మల్లిగాడు సదువుకోలె. సిన్నకోరా ఉంటే శాపలు పట్టనీకె పోయెటోడు. మేకల కాయురాంటేం ఆటి వాళ్ళి గ్గొట్టేటోడు. తండ్రి రాములు తన పేపకం దేసుకోని పన్నేస్తున్న ఏడుకున్నడు. ఉప్పాని పన్నేర్పుకుంటె ఉన్నాళ్లనే సక్కగ బతు కొచ్చు. ఇద్దు గట్టొచ్చు, ఒగ ఇంటోడు కావచ్చు. ఇంటోనికె తండ్రి మాటలు సనాగిడి సంద్ల లెక్కన తియ్యాటప్పుంటు. కాని మల్లిగానికేమో ఏమికారుంత సేదపెంచపాడ్.

ఏప పండ్లు పండి భూవిమ్మద రాల్తాయి పోతాయి. పూళ్ళ అందరూ ఏప గింజ లేరుకుంటు న్నరు అమ్ముకోనికె. శేరు గింజలకు పావుల పైస లిస్తరు. గిట్ల నీలెక్కన గింజలేరి సంచుల కొద్ది పేసినోల్లున్నరు.

మల్లిగాడు భూవిమ్మది గింజ లేరుకునేది సోంబు ఆడి పేడుబుద్ధి సెరల రేగిందేమో, సెట్టెక్కిండు ఉన్న పండ్లన్నిన్ని ఉరిపేసుకుందమని. గంటట్లనే సెట్టెక్కిండు. కొమ్మలూపిండు. కొమ్మనూపితే పూసెండుగాని, కోతి లెక్కన ఎగుర్లాడ మన్నార్. ఆ కొమ్మ్లాడిండు సప్పనే కొమ్మిర్గింది. కింద పడంగనే ఆని ఎడమ పెయ్యిరిగింది.

కొడుకు పెయ్యిరిగిందని తెల్పినంక, రాములు అప్పుల అప్పని గిన్ని గిన్ని పైసలు బాకీ దీసుకోని పట్నమున్నా పోక్కపోతే బాగ జేయించనీకె. ఆ తాళ్ళనే మగారి బుచ్చయ్యతోటి సెట్టు పంపించి, కట్టు గట్టించిండు. పెయ్యి సరిగ్గతు క్కోలె. ఇంతె బొక్క వంకరయింది. గప్పట్నుంచే మల్లిగాన్ని తొంటపెయ్యంటుంది.

ఒకనాడు మల్లిగాడు తల్లిదండ్రులకు సెప్ప కుండ పట్నం పోయిండు. అడ తొంటపెయ్యి సెప్పు కుంట, 'బలాపోన్ని కాల్ మొక్క—ఒక పైసెయ్యండి. గరీబోన్ని దండం బెడ్త దర్మం సేయిం'డని అడు క్కుంట బతికిండు. గుడ్డోల్ల దోస్తానపట్టి అల్ల పైసల్ల గూడ పాలు పంచుకున్నడు. రైళ్ళల్ల దొంగతనంగ ఎక్కుకుంట, దిగుకుంట రైలు పెట్టెల్లనే కాపురం బెట్టిండు.

ఒకనాడొగ పోలీసు జమేదారుడు రైళ్ళల్ల దిరిగే మల్లిగాన్ని దగ్గర్కి పిలిచి 'ఏ వూరు? ఏం పే'రని అడి గిండు. మల్లిగాడప్పటికే అబద్దాలు నేర్చుకోని ఆతేండ్లయింది. ఇగ నిజమేడంగ జెప్తడని. 'దొరా! నాది మిడ్జిల్ల. పూళ్ళ గత్తరొచ్చి మావోల్లం దరూ సచ్చిపోతే, ఉన్నింటి కింత కంపగొట్టి నీ పట్నం బాట పట్టిన—'అనేర్లరని పచ్చబద్దాలు సెప్పిండు.

జమేదారుసాబు తురుకాయన. ఆయన కొడ్కు లెక్కడ్నో 'గల్ఫ్ దేశం'ల పన్జేస్తుండరంట. ఇంగాయనకేం తక్కువ? పైసల మీద పైసలొస్తుండయాన్నించి—జమేదారు సాబు కోడండ్ల సుకుణమే సెప్పాలా, బట్టలిస్త్రీ జేసే డ్రయి క్లీనింగ్ షాప్ పెట్టిండా, ఎన్నో షాపులే ఖాలాయిం చిండు. ఇండ్లు గట్టిండు—ఇంకెంత భూమే కొనుక్కున్నడు.

"అరె బచ్చా! మా ఇంట్ల ఉంటవ్? దినాక్క నాతోటనే ఉంటే కల్చిక్. ఖానా పినా. కప్డా బనా."

పైసల్కి ఎక్కడలేతో శాదీ సేసుకోవచ్చు." అడి గిండు జమేదార్ సాబు.

"అట్లనే సాబ్!" అన్నడు మల్లిగాడు.


జమేదార్‌సాబు దుకాణంల పన్జొరికింది మల్లి గానికి. దినాం బట్టలమూట సైకిల్కి కట్టుకోని దుకాణాన్కి తీస్కపోయెటోడు. అడనే ఉండోని గండిగ్వా బనయుంటే సూసి, అట్నే కూర్చొనె టోడు. అడనే అప్పుడప్పుడు ఇస్త్రీ గూడ సేసే టోడు. ఆ రంగు రంగుల షాన్‌దార్ బట్టల్ని సూస్తుంటె మల్లిగాని మనసు మురుసుకున్నదట్లా

ఉరెగ్గడుతున్నాడుగాని 'నా అప్పనాడ ఈ పట్నంల పటోళ్లేసుకోని తిరిగినోడే' అనోసన్ల పల్లెయ్యాల వచ్చిందిగ వాగుల్ల నీళ్ళ సుడి దిర్గ తున్నట్లుండయి. ఆలోసన్లంట రావ పెగని ఎన్నో తీర్ల ఆలోసించుకోవచ్చు. ఉపాయాల్ని నేను కొచ్చు.

తెల్లారి దుకాణాన్కి తీస్కపోనీకె బట్టలాతికి నంక మూట గట్కోని బుక్కెడంత దినొచ్చి గామూట మీదనే పండుకోని, లోపల రంగు రంగు బట్టల మీది డిజైన్ల లెక్కన, కలర్ కలర్ కలలు గన్నడు మల్లిగాడు. అదిప్పు డక్కడ లేదు,

# గాలం

బి. శ్రీరామ్ రెడ్డి




పెళ్లిలెక్కన పెంజరించేది. 'అల్లీయమ్మ, గీపీల్లెంత జూసిండుంబు! గద్వాల్దేమో, గిదానిగల్లుదేమో, గది పోసం మల్లిది కావచ్చు. గిది గట్టుకుంటే ఒడోల్ల ఎంత సజాగ కండ్లపడ్తదో? గాంటోల్లన్ బెరిక లేస్తున్నట్లుండది. ఎంత జూసుండ వచ్చు! కుడుల్లోనాడ శానా శానా మంచి గుండయే. నా పెద్ద సీతేమ సూరాయమ్మ! నా యక్క పుట్టుకుంటెనా సజెంగా సిమ్మ బొమ్మలెక్కన సేపుడ్తరు. మల్లి నా అప్ప గాంట్ల గిట్లుంటే మీడ్డా దాసారాజైపోదా? గిప్పుడు

పూళ్ళ ఉన్నడు పెళ్ళంపల్లిల. అక్క నాగమణికో సీర గట్టించి ఆమె నాణ్ణీని సేసిండు—తల్లి నోపమ్మ కింకోటి సుట్టించి అంజల్దేవినే సేసిండు. ఇగ వాళ్ళప్ప ఎమ్మాట రాసారాన్నై పోయిండు పటోళ్ల వేసుకోని.

తెల్లారింది. బట్టల్సంచి నెత్తిన పెట్టుకోని పోవట్టిండు. జమదార్ సాబు పెద్ద కొడుకొచ్చి, "అరే మియ్యా! సైకిల్కి తీస్కపో. ఉల్టా దూర్ ఎట్ల పోతవ్" అన్నడు.

"నా సాబ్! దన్ని డ్రేవు ఇర్గి పోయింది—

